సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం । 27 । ఫిబ్రవరి । 2024



వివాహిత దారుణ హత్య

పోలవరం మండలం కొత్త రామయ్యపేట పునరావాస కేంద్రంలో వివాహిత దారుణ హత్యకు గురైంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 8లో ▸

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

సీఎం జగన్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని మంత్రి కారుమూరి అన్నారు. 8లో ▸

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.39 కోట్లు

ద్వారకాతిరుమల చినవెంకన్న హుండీల ఆదాయాన్ని లెక్కించారు. 28 రోజులకు రూ.2,39,33,108 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు.


8లో

న్యూస్‌రీల్

జాతీయ లోక్ అదాలత్ తేదీ మార్పు


మేరీగ్రేస్ కుమారి, చైర్‌పర్సన్

ఏలూరు (టూటౌన్): మార్చి 9న నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను మార్చి 16వ తేదీకి మార్చినట్టు శాశ్వత లోక్ అదాలత్ చైర్‌పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి తెలిపారు. స్థానిక జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవన్‌లో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు లోక్ అదాలత్ తేదీని మార్పు చేశామని, న్యాయవాదులు, కక్షిదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. రోజూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం కుటుంబ వివాద కేసులో భార్యాభర్తల మధ్య రాజీ చేశామన్నారు. లోక్ అదాలత్‌ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలను ఆర్‌బీఐ ఆధ్వర్యంలో సోమవారం నుంచి వారం పాటు నిర్వహించనున్నారు. కలెక్టరేట్‌లో జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని బ్యాంకుల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారితో పాటు ఇద్దరి ప్రోత్సాహక నగదు బహుమతులు అందిస్తారు. అలాగే డిగ్రీ విద్యార్థులకు క్రాస్ వర్డ్ పోటీలు నిర్వహించి బహుమతులు ఇస్తామని జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి ఎ.నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

మర్యాదపూర్వక భేటీ


కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

భీమవరం(ప్రకాశం చౌక్): ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సుమిత్‌కుమార్ గాంధీని సోమవారం భీమవరం కలెక్టరేట్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు.

టెన్త్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం


ఎ.వీరయ్యచౌదరి

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో వచ్చేనెల 18 నుంచి 30 వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను నడుపుతున్నట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.వీరయ్యచౌదరి ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. హాల్‌టికెట్ చూపించి ప్రయాణించవచ్చని, సకాలంలో కేంద్రాలకు చేరుకుని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

ఇన్‌చార్జి డీవైఈఓగా శ్రీరామ్


డి.శ్రీరామ్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు ఉప విద్యాశాఖాధికారిగా (ఇన్‌చార్జి) డి.శ్రీరామ్ నియమితులయ్యారు. ఇప్పటివరకూ ఏలూరు డీవైఈఓగా పనిచేసిన ఎన్‌వీ రవి సాగర్ పదోన్నతిపై అనంతపురం జిల్లా బుక్కపట్నం డైట్ ప్రిన్స్‌పాల్‌గా నియమితులు కావడంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో ఆ స్థానంలో ప్రస్తుతం భీమవరం ఉప విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న డి.శ్రీరామ్‌ను ఏలూరు ఇన్‌చార్జి డీవైఈఓగా నియమించారు. శ్రీరామ్ సోమవారం ఏలూరులో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన ఏలూరు డీఈఓ ఎస్.అబ్రహంను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

జగనన్న కాలనీల్లో కాంతులు

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వందలాది ఎకరాలు సేకరించి లక్షలాది మందికి స్థలాలు అందించారు. అలాగే గృహనిర్మాణాలకు ఆర్థిక సాయం అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఓ పక్క ఇంటి నిర్మాణాలు చురుగ్గా సాగుతుండగా.. మరోవక్క కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. దీనిలో భాగంగా జగనన్న కాలనీల్లో విద్యుదీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 1,616 లేఅవుట్లకు 1,094 లేఅవుట్లలో విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి.


విద్యుత్ కాంతులీనుతున్న జగనన్న కాలనీ, (ఇన్‌సెట్) కాలనీలో విద్యుత్ స్తంభాలు

అభివృద్ధి వెలుగులు

- 1,094 లేఅవుట్లలో విద్యుదీకరణ పూర్తి
- 1.70 లక్షల ప్లాట్లకు రూ.148.51 కోట్ల ఖర్చు
- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- సొంత స్థలాల్లో లబ్ధిదారులకూ విద్యుత్ సౌకర్యం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పేదలకు 1.70 లక్షలకు పైగా ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జగనన్న కాలనీలు కొత్త ఊళ్లను తలపిస్తున్నాయి. అలాగే కాలనీలను నివాసయోగ్యంగా మలిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తోంది. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ కాలనీలన్నీ కాంతులతో మెరిసేలా చర్యలు తీసుకుంది.

1,094 లేవుట్లు.. రూ.148.51 కోట్లు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా పేదలకు 1,616 లేఅవుట్లలో ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసింది. మొత్తంగా 1,70,197 మందికి ఇళ్లు మంజూరు చేసింది. జగనన్న కాలనీల్లో ఇళ్లకు విద్యుదీకరణ పూర్తి చేయడానికి విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా పనులు చేస్తున్నారు. ఇప్పటికే 1,094 లేఅవుట్లలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశారు. మరో 522 లేఅవుట్లలో విద్యుదీకరణ పనులు పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న తమకు విద్యుత్ సదుపాయం కల్పించడంపై లబ్ధిదారులు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇప్పటివరకూ ప్రభుత్వం జగనన్న కాలనీల్లో విద్యుదీకరణకు రూ.148.51 కోట్లను వెచ్చించింది.

సొంత స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారికీ..

జిల్లాలో సొంత స్థలం ఉండి అందులో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సైతం ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించింది. ఇలా జిల్లాలోని ఐదు డివిజన్లలో కలిపి మొత్తం 37,268 మంది గృహాలకు సంబంధించి రూ.24.28 కోట్లు ఖర్చు చేసి పూర్తిస్థాయిలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 2,07,465 గృహాలకు సంబంధించి విద్యుదీకరణ పనులకు రూ.172.79 కోట్ల నిధులను ఖర్చు చేయడం విశేషం.

త్వరలోనే నూరు శాతం



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జగనన్న ఇళ్ల కాలనీలకు సంబంధించి మొదటి, రెండో విడతల్లో మంజూరైన మొత్తం ఇళ్లకు విద్యుదీకరణ పనులు పూర్తి చేయడానికి మా సిబ్బంది నిరంతరాయం కృషి చేస్తున్నారు. ఇప్పటికే 1,094 లే అవుట్లలో విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. మిగిలిన లేఅవుట్లలో పనులు వేగంగా చేపట్టాం. మార్చి నాటికి మొత్తం కాలనీలను విద్యుత్ కాంతులతో మెరిసిపోయేలా చేస్తాం. ఎక్కడా జాప్యం లేకుండా నిరంతరాయంగా పనులు చేపట్టేలా ఆదేశాలిచ్చాం.

– పి.సాల్మన్‌రాజు, ఈపీడీసీఎల్ ఏలూరు సర్కిల్ ఎస్ఈ

1,537 ట్రాన్స్‌ఫార్మర్లు.. 39,113 స్తంభాలు

- జగనన్న కాలనీల్లో విద్యుదీకరణకు 1,537 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు.
- విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా కెపాసిటీ వారీలుగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు.
- ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం వారీగా 160 కేవీ 75, 100 కేవీ 461, 63 కేవీ 146, 40 కేవీ 135, 25 కేవీ 21, 156 కేవీ 682 ఉన్నాయి.
- ప్రతి ఇంటికీ విద్యుత్ లైన్ వెళ్లేలా 1616 లేఅవుట్లలో 9.1 మీటర్ల విద్యుత్ స్తంభాలు 26,912, 8 మీటర్ల విద్యుత్ స్తంభాలు 12,201 ఏర్పాటుచేశారు.
- 11 కేవీ విద్యుత్ లైన్లు 101.90 కిలోమీటర్లు, 6.3 కేవీ విద్యుత్ లైన్లు 33.67 కిలోమీటర్లు, లోటెన్షన్ 3 వైర్లు 155.84 కిలోమీటర్లు, లోటెన్షన్ 5 వైర్లు 419.89 కిలోమీటర్లు వినియోగించారు.

విద్యుదీకరణ పనులు పూర్తి

జగనన్న లేఅవుట్లు	ప్లాట్లు	వెచ్చించిన మొత్తం
1,094	1,70,197	రూ.148.51 కోట్లు

సొంత స్థలాల్లో లబ్ధిదారులు	వెచ్చించిన మొత్తం
37,268	రూ. 24.28 కోట్లు

జగనన్న కాలనీల్లో విద్యుదీకరణకు ఖర్చు

డివిజన్	లేఅవుట్లు	ప్లాట్లు	వెచ్చించిన మొత్తం (రూ.కోట్లలో)
ఏలూరు	338	53,030	32.25
జంగారెడ్డిగూడెం	198	11,623	17.59
తాడేపల్లిగూడెం	261	25,429	33.59
భీమవరం	110	20,281	14.46
నరసాపురం	375	27,217	15.04
నిడదవోలు	334	32,617	35.56



గూడెం మున్సిపాలిటీకి జాతీయ పురస్కారం


మాట్లాడుతున్న కమిషనర్ శామ్యూల్

తాడేపల్లిగూడెం/తాడేపల్లిగూడెం అర్బన్: పారిశుద్ధ్య నిర్వహణలో తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ జాతీయ స్థాయిలో 16వ స్థానం, రాష్ట్రస్థాయిలో రెండో స్థానం పొందింది. ఈ మేరకు జాతీయ పురస్కారానికి ఎంపికైంది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎ.శామ్యూల్ మాట్లాడుతూ పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా అంశాలపై ఢిల్లీ నుంచి వచ్చిన తేజస్ సర్వే బృందం పట్టణంలో పర్యటించిందన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారన్నారు. వచ్చేనెల 5న అవార్డు తీసుకుంటామని, తాను, ఎంఈ మురళీకృష్ణ, పారిశుద్ధ్య విభాగ అధికారులు చిదంబరం శ్రీనివాసు, కొల్లా అఖిల్, శ్రీమన్నారాయణ, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు ఢిల్లీ వెళుతున్నట్టు చెప్పారు. మున్సిపల్ పారిశుద్ధ్య అధికారులు, మేస్త్రీలు, సచివాలయ సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ అధికారులు కృషి ఉందన్నారు. అలాగే సీఎం జగన్, డి ప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సహాయ, సహకారాలు, ప్రోత్సాహం ఉందన్నారు. పట్టణ ప్రణాళికా అధికారి హరిప్రసాద్, రెవెన్యూ అధికారి రవికుమార్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వేగంగా స్పందన అర్జీల పరిష్కారం

కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

భీమవరం (ప్రకాశంచౌక్): స్పందన అర్జీలకు వేగంగా స్పందించి చక్కటి పరిష్కారం అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్‌గా ఇక్కడ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు ఆదేశాలిస్తూ అర్జీదారులకు భరోసా ఇచ్చారు. అర్జీలు రీ ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో 237 అర్జీలు అందాయని చెప్పారు. జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీఆర్వో బి.శివనారాయణరెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్ పీడీ కానాల సంగీత్ మాధుర్, జిల్లా సచివాలయాల అధికారి కేసీహెచ్ అప్పారావు, డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి పాల్గొన్నారు.

బధిరుల వినతి : బధిరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు జి.శివసత్య శ్రీనివాస్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బధిరుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ పథకాలు, సబ్సిడీ రుణాలపై బధిరులకు అవగాహన కల్పించాలని కోరామన్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో బధిరులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారన్నారు. ఉపాధ్యాయురాలు వై.మాధుర్య, సంఘ అధ్యక్షుడు టి.రాము, ఎం.మహాలక్ష్మి పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

భీమవరం: జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో టెన్త్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. మార్చి 18 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, రెగ్యులర్ విద్యార్థులు 21,341 మంది, గత పరీక్షల్లో తప్పిన 6,085 మంది హాజరుకానున్నారన్నారు. అలాగే ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహించే ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియెట్ పరీక్షలకు 2,887 మంది హాజరుకానున్నారని చెప్పారు. అలాగే టెట్, ఇంటర్మీడియెట్ పరీక్షలు కూడా జరుగనున్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలన్నారు. జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ డీఆర్వో బి.శివనారాయణరెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, డీఈఓ వెంకటరమణ పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో స్వీప్ నోడల్ అధికారి జీసీహెచ్ ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్వీప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 82 శాతం ఓటింగ్ నమోదైందని, రానున్న ఎన్నికల్లో 95 శాతానికి పైగా పోలింగ్ నమోదయ్యేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగుల ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తే అది తల్లిదండ్రుల వరకు చేరుతుందన్నారు.

నేటి నుంచి టెట్ పరీక్షలు


మాట్లాడుతున్న ఏడీ నరసింహరావు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో మంగళవారం నుంచి టెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగే చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్, టెట్ పరీక్షల జిల్లా పరిశీలకుడు ఆర్.నరసింహరావు సూచించారు. సోమవారం టెట్ పరీక్షలకు సంబంధించి డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు స్థానిక డీఈఓ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ అక్రమాలు, మాల్‌ప్రాక్టీస్‌లకు తావులేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులను ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతించమని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో గాలి, వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలని, అభ్యర్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.

'పశ్చిమ'లో మూడు కేంద్రాలు

భీమవరం: జిల్లాలో మంగళవారం నుంచి జరిగే ఏపీ టెట్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్టు డీఈఓ ఆర్.వెంకటరమణ సోమవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 6 వరకు పరీక్షలు జరుగుతాయని, కేంద్రాల వద్ద 144 సెక్షన్, పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం డీఎన్నార్ కళాశాల క్యాంపస్‌లో రెండు సెంటర్లు, తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఒక సెంటర్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులు గంట ముందు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

నడుస్తున్న బైక్ నుంచి మంటలు


గుండుగొలనుకుంటలో రోడ్డుపై కాలిపోతున్న వాహనం

ద్వారకాతిరుమల: రోడ్డుపై వెళుతున్న బైక్ నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చి దగ్ధమైన సంఘటన గుండుగొలనుకుంటలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కామవరపుకోట మండలం వడ్లపల్లికి చెందిన రామిశెట్టి హరీష్ తన బైక్‌పై ద్వారకాతిరుమల నుంచి స్వగ్రామానికి వెళుతున్నాడు. మార్గమధ్యలో గుండుగొలనుకుంట వచ్చేసరికి బైక్ బ్యాటరీ వద్ద షార్ట్ సర్క్యూట్‌తో మంటలు రేగాయి. దీంతో హరీష్ బైక్ నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. మంటలను ఆర్పేందుకు అతడు ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. కొద్ది నిమిషాల్లోనే బైక్ పూర్తిగా దగ్ధమైంది.

2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు


ఎంటీఎస్ టీచర్‌గా నియామక పత్రం అందిస్తున్న విద్యాశాఖ ఏడీ నరసింహరావు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): 2008 డీఎస్సీలో అర్హత సాధించి ఉద్యోగాలు పొందని పలువురు అభ్యర్థులకు మినిమమ్ టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ప్రాతిపదికన ఉద్యోగాల్లో నియమిస్తూ సోమవారం డీఈఓ సి.అబ్రహం నియామక పత్రాలు అందించారు. 2021 జూలైలో కొందరిని ఉద్యోగాల్లో నియమించగా, అప్పట్లో పలు కారణాలతో ఉద్యోగాలు పొందలేకపోయిన మరో 18 మంది అర్హులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమం చేపట్టారు. ఇద్దరు అభ్యర్థులు గైర్హాజరు కాగా మిగిలిన 16 మందికి పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ ఆర్.నరసింహరావు చేతులమీదుగా నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు తీసుకున్న అనంతరం గత డీఎస్సీల్లో అర్హులైన అభ్యర్థులకు సైతం ఎంటీఎస్ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలిచ్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. ఇలా జిల్లాలో సుమారు 600 మంది అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చారన్నారు.

28న రీజనల్ జాబ్ మేళా

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట)/భీమవరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న రీజనల్ జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. రాజమహేంద్రవరంలోని మార్గాని ఎస్టేట్‌లో జాబ్ మేళాలో ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలకు చెందిన నిరుద్యోగులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సుమారు 120కు పైగా కంపెనీల్లో దాదాపు 5 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. టెన్త్, ఇంటర్మీడియెట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్హతలు కలిగి 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 96031 61039, 91339 12947 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

మిథున్‌రెడ్డిని కలిసిన జెట్టి



మిథున్‌రెడ్డిని మర్యాపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేస్తున్న జెట్టి గురునాథరావు

జంగారెడ్డిగూడెం: ఇటీవలే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మెట్ట ప్రాంత సీనియర్ రాజకీయ నాయకులు జెట్టి గురునాథరావు సోమవారం విజయవాడలో వైఎస్సార్‌సీపీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్, పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేశారు. అలాగే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఏజెన్సీ, మెట్ట ప్రాంతంలోని రాజకీయ పరిస్థితులను కొద్దిసేపు వారితో చర్చించారు. కాగా, జెట్టి గురునాథరావు మాట్లాడుతూ తాను, తన క్యాడర్ భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానని తెలియజేశారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.39 కోట్లు

29 రోజులకు వచ్చిన రాబడి



హుండీల నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయ హుండీల లెక్కింపు స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో సోమవారం అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ జరిగింది. ఈ లెక్కింపులో చినవెంకన్నకు విశేష ఆదాయం సమకూరింది. గడచిన 28 రోజులకు గాను నగదు రూపేణా స్వామి వారికి రూ.2,39,33,108 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు చెప్పారు. అలాగే కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 424 గ్రాముల బంగారం, 5.674 కేజీల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. అదేవిధంగా లెక్కింపులోకి రాని రద్దు అయిన పాత రూ.2వేలు, రూ.వెయ్యి, రూ.500 నోట్ల రూపంలో రూ.43 వేలు లభించినట్టు చెప్పారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధికి మరింత ఊతం

- కూలీల సంక్షేమానికి జగన్ సర్కార్ పెద్దపీట
- 2023–24లో నూరుశాతం పనిదినాల కల్పన
- జిల్లాలో 1.77 లక్షల కూలీలకు జాబ్‌కార్డులు
- బ్యాంక్ ఖాతాలకు రూ.89.41 కోట్ల జమ
- 2024–25లో 44 లక్షల పనిదినాలే లక్ష్యం



పాలకోడేరు మండలం శృంగవృక్షంలో ఉపాధి హామీలో పనులు చేస్తున్న కూలీలు



పాలకోడేరులో కాలువ తవ్వకాల పనులను చేస్తున్న కూలీలు

పాలకోడేరు : గ్రామీణ ప్రాంతాల నుంచి కూలీల వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది. ఇందుకోసం పల్లెల్లో కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వైఎస్ జగన్ సర్కార్ కల్పిస్తోంది. జాబ్ కార్డులు కలిగి ఉన్న వారందరికీ ఉన్న ఊర్లోనే ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. పశ్చిమగోదావరి జిల్లాలో ఈ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023–24 ప్రణాళికలో 37,10,138 పనిదినాలు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు వంద శాతం పనిదినాలు పూర్తయ్యాయి. అలాగే నీటి సంరక్షణ పనులను చేపట్టి భూగర్భ జలాల అభివృద్ధికి కృషి చేశారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ ప్రణాళికలో రైతులు, కూలీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ పనులను చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామ సభల్లో ఉపాధి క్షేత్ర సహాయకులు ఇప్పటికే పనులను గుర్తించారు. గత ఏడాది కంటే 4 లక్షల పనిదినాలు అదనంగా చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు.

కొత్త పనులకు ఆమోదం

జిల్లాలో ఉపాధి హామీ పథకంలో 1.77 లక్షల కూలీలు జాబ్ కార్డులు కలిగి ఉన్నారు. ఇందులో లక్షా 33వేలు యాక్టివ్ కూలీలు ఉన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి 44 లక్షల పనిదినాలకు ఆమోదం లభించింది. ఇందులో కూలీల వేతనాల కోసం రూ.106.04 కోట్లు కేటాయించారు. రోజు కూలీ రూ.241 కాగా, ఇతర వేసవి అలవెన్స్‌లు, నీటి రవాణా కోసం మరింత జమ చేసి ఇవ్వనున్నారు. అయితే కూలీల సగటు వేతనంగా రోజుకు రూ.250 వరకు పొందే అవకాశం ఉంది.

పండ్ల తోట పెంపకం పనులకు ప్రాధాన్యం

ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటలు పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ ఉద్యాన రైతులను ప్రోత్సహిస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 16 ఎకరాల్లో 152 మంది రైతులు మామిడి, సపోటా, బత్తాయి, దానిమ్మ, మునగ, జామ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటలు పెంచుకునేందుకు ప్రోత్సాహం అందిస్తోంది. తద్వారా రైతులు కావాల్సిన రాయితీలు అందిస్తూ సాగు విస్తరణకు కృషి చేస్తోంది.

ఏప్రిల్ నుంచి పనులు

ఏప్రిల్ 1 నుంచి కొత్త పని దినాలు అమలులోకి వస్తాయి. ఇప్పటికే 100 రోజులు పూర్తయిన కూలీలు తిరిగి పనుల్లో భాగస్వామ్యం కానున్నారు. కూలీలు చేపట్టాల్సిన పనులు ఇప్పటికే గ్రామసభల ద్వారా ఆమోదం పొందాయి. అడిగిన వారందరికీ ఊళ్లోనే ఉపాధి కల్పించేలా ప్రణాళికలు తయారు చేశారు. అయితే ఎన్‌ఐసీ సర్వర్ అమల్లోకి రావడంతో ఉపాధి పథకంలోని సమూల మార్పులు వచ్చాయి. శ్రమించే కూలీలకు ప్రాధాన్యం దక్కనుంది. తూతూమంత్రంగా పనులు చేస్తూ మమ అనిపించే వారికి సగటు వేతనం జమ కావడం కష్టం. కూలీ చెల్లింపు మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 60:40 నిష్పత్తిగా లెక్కిస్తారు. దీంతో కూలీలకు వేతన రూపేణా ఎంత ఎక్కువ జమైతే అంతే మొత్తంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులు విడుదలవుతాయి. దీంతో జిల్లా అధికారులు యాక్టివ్ కూలీలకు పనుల్లో ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు.

పేదలకు ఎంతో ఉపయోగం



మా ఊర్లోనే మాకు ఉపాధి దొరుకుతోంది. భర్తతో కలిసి ఈ ఏడాది వంద రోజులు పనులు పూర్తి చేశా. వారానికి నేను, నా భర్త కలిసి రూ.2,800 నుంచి రూ.3 వేల వరకు సంపాదిస్తున్నాం. నెలకు రూ.12 వేల వరకు ఆదాయం వస్తోంది. మాలాంటి పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంది.

– మందలంక గ్రేస్, ఉపాధి హామీ మేట్, వేండ్ర, పాలకోడేరు మండలం

సకాలంలో వేతనాలు జమ



గ్రామాల్లో పేద కుటుంబాలకు ఉపాధి హామీ పనుల వల్ల పని దొరుకుతోంది. మా కుటుంబాన్ని ఈ పనులు ఆదుకుంటున్నాయి. పనులను సద్వినియోగం చేసుకుంటూ ఏడాదిలో 100 రోజులు పనులకు వెళుతున్నాం. ప్రభుత్వం సకాలంలో వేతనాలను కూడా జమ చేస్తోంది. అధికారులు ఊర్లోనే పనులు కల్పిస్తున్నారు.

– కె.పద్మకుమారి, ఉపాధి హామీ కూలీ, గొరగనమూడి, పాలకోడేరు మండలం

ఏప్రిల్ 1 నుంచి పనులు



జిల్లాలో అడిగిన ప్రతి కూలీకి అతని ఊర్లోనే ఉపాధి పనులు కల్పించాం. కరోనా లాంటి కష్టకాలంలో కూడా పనులు జరిగాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది 4 లక్షల పనిదినాలు అదనంగా పెంచాం. రోజు కూలీ సగటు రూ.241 చొప్పున అందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో పనులు గుర్తింపు పూర్తయింది. ఏప్రిల్ 1 నుంచి పనులు కల్పిస్తాం.

– కె.మణికుమార్, డ్వామా ఏఓ, భీమవరం

వైఎస్సార్ సీపీలోకి జనసేన కార్యకర్తలు



అత్తిలిలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి కారుమూరి

అత్తిలి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలిలో సోమవారం జనసేన పార్టీ కార్యకర్తలు మంత్రి కారుమూరి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ఘన విజయానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయానికి వైఎస్సార్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నాడు–నేడు పథకం ద్వారా రాష్ట్రంలో పాఠశాలలను గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జడ్పీ కో–ఆప్షన్ సభ్యులు మహ్మద్ అబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వరి వంగడాల అభివృద్ధికి నిరంతరం పరిశోధనలు



మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ డి.శ్రీనివాస్

పెనుమంట్ర : తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను ఇవ్వడంతో పాటు చీడపీడలను తట్టుకునే వరి వంగడాల రూపకల్పనకు నిరంతర పరిశోధనలు చేస్తామని మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం సహ సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాస్ చెప్పారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో వరి ప్రధాన ఆహార పంటగా ఉందని, మన రాష్ట్రంలో సుమారు 21.99 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. నిరంతరం పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలకు అనుగుణంగా వరి ఉత్పాతకతను పెంచి ఆహార భద్రతకు వరి పంట ముఖ్య భూమిక పోషిస్తోందన్నారు. మేలైన అధునాతన వంగడాల ఎంపిక, మెరుగైన యాజమాన్య పద్ధతులను అవలంభించడం ద్వారా వరి ఉత్పాతకతను పెంచవచ్చని, రైతులకు అవసరమైన అనువైన రకాలను రూపకల్పనలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం మార్టేరుకు విశిష్టస్థానం ఉందన్నారు. ఈ పరిశోధనా స్థానం 1925లో స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు 68 రకాల, 2 హైబ్రీడ్స్ రకాల వరి వంగడాలను కనుగొని దేశ ఆర్థిక పరిపుష్టికి ఎంతో దోహదపడిందన్నారు., ఈ పరిశోధనా స్థానంలో మరిన్ని పరిశోధనలు జరిగేలా కృషి చేస్తానని అన్నారు. రైతులు వినియోగదారులు అవసరాలకు అనువైన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చి చీడపీడలను తట్టుకునే రకాలను అధునాతన పద్ధతుల ద్వారా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని శ్రీనివాస్ చెప్పారు. తొలుత వ్యవసాయ పరిశోధనా స్థానం సహ సంచాలకులుగా డాక్టర్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. వైరా పరిశోధనా స్థానం నుంచి ఇక్కడకు ఆయన బదిలీపై వచ్చారు. కాగా, ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన డాక్టర్ ఎం.భరతలక్ష్మి బదిలీ కావడం తెలిసిందే. డాక్టర్ శ్రీనివాస్‌కు శాస్త్రవేత్తలు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

ఆర్.ఓ.సి.నం.117/2023/ఇ1 తేది.24-02-2024

ఆకివీడు నగర పంచాయితీ

ఆకివీడు నగర పంచాయితీ పరిధిలో షార్టు టెండరు నోటీసు నెం.76 to 79/Akvd/GGMP/2023-24/E1 లోని గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి 4 పనులు చేయుటకు అంచనా మొత్తం రూ.17-05 లక్షలకు గాను ఇ-ప్రొక్యూరుమెంట్ ద్వారా తేది.25-02-2024 నుండి 28-02-2024 వరకు జి.వో.యం.ఎస్.నెం.94 లేదా దానిపై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిస్ట్రరు కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూరుమెంట్ మార్కెట్ www.tender.apeprocurement.gov.in ద్వారా మున్సిపల్ కమీషనర్, ఆకివీడు నగర పంచాయితీ, పశ్చిమ గోదావరి జిల్లా. (ఫోన్/ఫ్యాక్స్/సెల్ నెం.08816-252646/85020 60500) వారిని సంప్రదించగలరు.

మున్సిపల్ కమీషనర్, ఆకివీడు నగర పంచాయితీ

TADEPALLIGUDEM MUNICIPALITY
E- PROCUREMENT TENDER NOTICE
Roc No.2422/E1/2023-24 Dated: 26-02-2024

S.No	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs.)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1	Civil,Water Supply & Electrical Works - 22Nos	General Founds	203.73	27.02.2024	04.03.2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site https://tender.apeprocurement.gov.in

Commissioner
Tadepalligudem Municipality

తణుకు పురపాలక సంఘం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.1684/08/2024/ఇ1, తేది: 26.02.2024

తణుకు పురపాలక సంఘ పరిధిలో ఈ దిగువ చెప్పిన పనులకు ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

		ఇ.సి.వి. (రూ.లక్షలలో)
1) రోడ్డు పనులు	2 నెం.లు	35.20
2) డ్రయిను పనులు	1 నెం.	6.61
3) బిల్డింగ్ పనులు	4 నెం.లు	83.05
4) ఎలక్ట్రికల్ పనులు	1 నెం.	10.69
5) ఇతరములు	2 నెం.లు	13.86

సంబంధిత వివరములకు www.apeprocurement.gov.in వెబ్ సైటు నందు ది. 28.02.2024వ తేది నుండి చూడవచ్చును.

కమీషనరు,
తణుకు పురపాలకసంఘం.

బాధితులకు సత్వర న్యాయం చేయండి



తణుకు స్పందనలో ఓ మహిళ సమస్యను వింటున్న ఎస్పీ అజిత

తణుకు: ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారులు స్పందించి సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వేజెండ్ల అనిత ఆదేశించారు. తణుకు రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో ఆమె పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 11 ఫిర్యాదులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించారు. ఈ సందర్భంగా ఎస్పీ అజిత మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ వారం తణుకులో స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం తణుకు రూరల్, పట్టణ పోలీసు స్టేషన్లను ఆమె తనిఖీ చేశారు. స్టేషన్లలో రికార్డులను పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తణుకు సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక, అతిసమస్యాత్మక గ్రామాల్లోని ప్రజలతో తరచూ అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకునేలా ప్రజలకు పోలీసులు భరోసా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమరావు, తాడేపల్లిగూడెం డీఎస్పీ మూర్తి దిశ పోలీస్‌స్టేషన్ డీఎస్పీ సున్న మురళీకృష్ణ, తణుకు రూరల్, పట్టణ సీఐలు జీవీవీ నాగేశ్వరరావు, నాగరాజు, రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత దారుణ హత్య

- కత్తితో గొంతు కోసిన దుండగులు
- కొత్త రామయ్యపేటలో ఘటన
- వెలుగులోకి రాని హత్యకు కారణం



మేడూరి దుర్గ (ఫైల్)



కొత్తరామయ్యపేటలో దుర్గ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పోలవరం రూరల్: కొత్త రామయ్యపేట పునరావాస కేంద్రంలో ఆదివారం రాత్రి ఓ వివాహిత దారుణ హత్యకు గురైంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆమెపై కత్తితో దాడి చేయడంతో కంఠం తెగి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీనిపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేడూరి దుర్గ (38) భర్త, కుమారుడు ఆదివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి 9 గంటలకు తిరిగి వచ్చేసరికి దుర్గ ఇంటి బయట ఆవరణలో పడి ఉండటాన్ని వారు గమనించారు. ఎంతకూ కదలకపోవడంతో కుమారుడు అమ్మా అని పిలుస్తూ ఆమెను పక్కకు తిప్పేసరికి రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నట్లు గుర్తించాడు. ఇరుగు పొరుగువారికి పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ మధుబాబు, ఎస్సై పవన్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆ ప్రాంతంలో నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఇంటి పక్కనే ఉన్న మామిడి తోట నుంచి నిందితులు పరారైనట్లు భావిస్తున్నారు. మహిళ హత్యతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇంట్లో బీరువాలో ఉన్న రూ.50 వేలు నగదు, మృతురాలిపై ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు అలాగే ఉండటంతో చోరీ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. దీంతో హత్యకు గల కారణాలపై పోలీసులు పలు కోణాల్లో విచారణ చేస్తున్నారు. దుర్గ బంటా మేస్త్రిగా పనిచేస్తుండగా, హత్యకు ముందు మహిళ ఫోన్‌లో ఎవరెవరితో మాట్లాడారు అనే విషయాలను పరిశీలిస్తున్నారు. డీఎస్పీ సురేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఘటనా స్థలానికి వెళ్లి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించామని, హత్యకు గల కారణాలపై సీఐ మధుబాబు ఆధ్వర్యంలో ఎస్సై పవన్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారన్నారు. త్వరలో నిందితుడిని పట్టుకుంటామన్నారు. మృతదేహాన్ని పోలవరం వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై పవన్‌కుమార్ చెప్పారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/348/2017 in OA/335/2016

(1) [illegible] 22.08.2017 [illegible]

(2) [illegible] రూ.67,31,273/- [illegible] ఆర్.పి. నం.348/2017 [illegible]

(CD-1) [illegible] డి.నం. 27-11-55. [illegible] భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా.

(CD-2) [illegible] డి.నం. 27-11-55. [illegible] భీమవరం. పశ్చిమగోదావరి జిల్లా

(3) తేది 31.10.2023 నాటికి బకాయి రూ. 97,19,058 [illegible]

(4) [illegible] https://www.bankeauctions.com [illegible]

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 27.03.2024, సా॥ 4 గం.ల వరకు — వేలం తేది:30.03.2024

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్	ప్లింత్ ఏరియా 1700 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. 401	రూ. 54,01,000	రూ. 5,40,100/-	రూ. 25,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

* [illegible]

(5) [illegible] https://www.bankeauctions.com [illegible] 9918183222, [illegible] andhra@c1india.com

(6) [illegible] https://www.bankeauctions.com [illegible]

(7) [illegible] 25790113035001, IFSC Code: IOBA0002579 [illegible] 28.03.2024 [illegible]

(8) [illegible] (మొబైల్ నెం.8328966063), [illegible] 0891-2502641, [illegible] iob2579@iob.in [illegible]

షెడ్యూలు ఆస్తి వివరములు

[illegible] తేది.26-11-2010 డాక్యుమెంట్ నెం. 8633/2010 [illegible] 27-17-46/B, [illegible] 575 చ॥గ॥ [illegible] 479 చ॥గ॥ [illegible] 52.27 చ॥గ॥ [illegible] 401. [illegible]

(నా స్వహస్తముతో మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రతో విశాఖపట్నం నందు తేది.20-02-2024 న జారీచేయడమైనది)

సం/- [illegible] రికవరీ ఆఫీసర్-II

క్లుప్తంగా

కోదండ రామాలయంలో వార్షికోత్సవ పూజలు



పూజలు చేస్తున్న దృశ్యం

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయం వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బోడపాటి వీర్రాజు దంపతుల ఆధ్వర్యాన స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష సహస్ర నామార్చన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నరసాపురం: నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. అజెండాలోని అంశాలతో పాటుగా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. సభ్యులంతా విధిగా హాజరుకావాలని కోరారు

పడాల వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడేపల్లిగూడెం (టీఓసీ): వాకర్స్ సభ్యులు సోమవారం పడాల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. అధ్యక్షుడు దూలం నాగరాజు, కార్యదర్శి చిప్పాడ గురుమూర్తి, కోశాధికారి మల్లారెడ్డి సారథి, కప్పల నరసింహమూర్తి, ఏఆర్‌కే సత్యనారాయణ, ఆర్.వీరబ్రహ్మం, దూలం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వాకర్స్ సేవలు అభినందనీయం



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ ఎయిర్‌స్ట్రిప్ మహిళా వాకర్స్ సేవలు అభినందనీయమని అధ్యక్షురాలు వనచర్ల విజయలక్ష్మి అన్నారు. కడకట్లలోని లెప్రసీ కాలనీలో రోగులకు సోమవారం మహిళా వాకర్స్ బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, చీరలు, దుస్తులు, పండ్లు అందజేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ రోగులను ఆదుకునేందుకు దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మీనా కుమారి, కుంట్ల కనకదుర్గ, ఇందిరా కుమారి, ఉదయ కుమారి, మేరీ వజ్రమ్మ, వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ జట్టు వర్కర్స్ అధ్యక్షునిగా గొర్రెల సతీష్



మాట్లాడుతున్న కర్రి నాగేశ్వరరావు

తాడేపల్లిగూడెం (టీఓసీ): కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా కార్మిక వర్గాలపై మోయలేని భారాలు పడుతున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు అన్నారు. పట్టణ కూరగాయల మార్కెట్ జట్టు వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవం సోమవారం గొర్రెల సతీష్ అధ్యక్షతన జరిగింది. వార్షికోత్సవంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా గొర్రెల సతీష్, సెక్రటరీగా బి.నాగ సత్యనారాయణ, కోశాధికారిగా పైలా పైడిన్న, మరో ఆరుగురితో నూతన కమిటీ ఎన్నికైంది. సీఐటీయూ నాయకులు సిరపరపు రంగారావు, గొన్నబత్తుల నాగేశ్వరరావు, జవ్వాది శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

ఆలయ పునఃప్రతిష్ఠకు రాట పూజ

ఆకివీడు: వచ్చేనెల 20వ తేదీన స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం పురస్కరించుకుని ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఆలయ సమీపంలోని పెద్దింటి అమ్మవారి ప్రాంగణంలో రాట పూజను మోటుపల్లి కృష్ణ దంపతులు నిర్వహించారు. రాట పూజ అనంతరం హోమం నిర్వహణకు, ఆలయ ప్రాంగణంలోనూ ప్రత్యేక పందిళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభిస్తారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపన సుబ్రహ్మణ్యం రాజు(ఏఎస్సార్), కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ, కమిటీ ప్రతినిధులు మోరా శ్రీనివాసరెడ్డి, జ్యోతి, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, కుంచాడ బాబ్జీ, కిమిడి నాగరాజు, రామశాస్త్రి, కిమిడి లక్ష్మణ్, సుబ్బారెడ్డి, ఇల్లాపు అప్పారావు పాల్గొన్నారు.

నవరత్నాలతో పారదర్శక పాలన

- రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు
- తణుకులో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం



మాట్లాడుతున్న మంత్రి కారుమూరి, చిత్రంలో నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల తదితరులు



అత్తిలిలో సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు

తణుకు అర్బన్: నవరత్నాలతో ప్రజలకు పారదర్శకమైన సంక్షేమాన్ని అందించి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కాలర్ ఎగరేసి తిరిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మున్సిపల్ బాలగంగాధర తిలక్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన తణుకు పట్టణం, రూరల్ పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి రహితంగా ప్రజలకు అందిన సంక్షేమంతో ప్రజల్లో పార్టీ కార్యకర్తలపై గౌరవం పెరిగిందని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మభూమి కమిటీల ముసుగులో ప్రజలను దోచుకుతింటే, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు మాత్రం నిజాయితీగా ప్రజలకు సంక్షేమం చేరువ చేసి వారి మన్ననలు పొందారని గుర్తుచేశారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ములేని ప్రతిపక్షాలు మూకుమ్మడిగా దాడిచేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, వాటిని ఛేదించేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. రెండేళ్లపాటు కోవిడ్ విజృంభిస్తే టీడీపీ నేతలు, కార్యకర్తలు ఎలుక కన్నాల్లో దాక్కున్నట్లుగా వ్యవహరించారని, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు మాత్రం ప్రజల్లోనే ఉన్నారనే విషయాన్ని ప్రజలు గమనించారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సీఎం జగన్ మేలు చేస్తారనే విషయం మరిచిపోవద్దని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించబోయే మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలు సుడిగాలిలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు.

ప్రజలకు మంచి జరిగితేనే ఓటెయ్యమన్న ఏకైక నేత సీఎం జగన్

మీకు మంచి జరిగితేనే నాకు ఓటెయ్యమన్న ఏకైక నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారని నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. ప్రతిపక్షాలు తాము గతంలో ఏం చేశామని చెప్పి ఓటగుతారని ఎద్దేవా చేశారు. బీసీలకు పెద్దపీట వేసిన నేత సీఎం జగన్ అన్నారు.

ప్రతి గడపకు కార్యకర్తలు వెళ్లాలి

గత ప్రభుత్వం ప్రజలకు ఏం చేసింది, ఈ ప్రభుత్వం ఏం చేసిందనే విషయాన్ని పార్టీ కార్యకర్తలంతా ప్రజలకు తెలియజెప్పాలని రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న అన్నారు. ప్రతి గడపకు ఆ ప్రాంత కార్యకర్త నేరుగా వెళ్లాలనిక, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని గుర్తుచేయాలని సూచించారు.

నవరత్నాల రుచి చూపించి జగన్ ఎన్నికలకు వెళ్తున్నారు

ప్రజాసంకల్ప యాత్రలో నవరత్నాల మ్యానిఫెస్టో విడుదల చేసి ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లు జగనన్న గెలిచారని, ఇప్పుడు ప్రజలకు ఆ నవరత్నాల రుచి చూపించి నేడు ఎన్నికలకు సమాయత్తమయ్యారనే విషయాన్ని పార్టీ కార్యకర్తలు గుర్తుంచుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు మేడిది జాన్సన్ అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, ఎంపీపీ రుద్రా ధనరాజు, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, మెహర్ అన్సారీ, యిండుగపల్లి బలరామకృష్ణ, మారిశెట్టి శివశంకర్, నూకల కనకదుర్గ, ఉండవల్లి జానకి, చంద్రు శ్యామల, కోట నాగేశ్వరరావు, అడ్డా బాబు, జంగం ఆనంద్‌కుమార్, పొట్ల సురేష్, వీరమల్లు ఫణీంద్ర, యడ్లపల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి లక్షల్లో లబ్ధి

ఇరగవరం: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లక్షల్లో లబ్ధి చేకూరినందునే గ్రామాల్లో ప్రజలు తమకు ఘన స్వాగతం పలుకుతున్నారని రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఇరగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి కారుమూరి అధ్వర్యాన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లక్షల్లో లబ్ధి చేకూర్చిన ఘనతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి 12 శాతం ఉన్న పేదరికాన్ని 6 శాతానికి తగ్గించారన్నారు. ఇది తాను చెబుతున్నది కాదని, కేంద్రం ఇచ్చిన గణాంకలను తెలిపారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలింపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సంచార, జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కె.ఇల్లిందలపర్రు, ఇరగవరం సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకుల శ్రీనివాస్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, ఎంపీటీసీలు మంగెన రామానాయుడు, పాలేశ్వరరావు, కిరణ్మయి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

అత్తిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. సోమవారం అత్తిలి షాదీఖాన భవనంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అధ్యక్షతన పార్టీ మండల నాయకులతో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం లభిస్తుంది అనడానికి నర్సాపురం ఎంపీ అభ్యర్థినిగా ప్రకటించిన గూడూరి ఉమాబాలే నిదర్శనమన్నారు. తణుకు నియోజకవర్గంలో తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు రూ.3,300 కోట్లు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన తనను ఎంపీ అభ్యర్థినిగా ప్రకటించడం బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ఎదుగుదలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, ఎంపీటీసీ సభ్యురాలు రంభ సుజాత, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, ఎస్సీసెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు, సర్పంచ్‌ల ఛాంబర్ మండలాధ్యక్షుడు శింగంశెట్టి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, నాయకులు ఆకుల పండుస్వామి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, సబ్బితి రాజేష్, బొంతా యశోద, పంపన బుజ్జి పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్‌ల ప్రారంభం



మంచిలిలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

అత్తిలి: అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా అత్తిలి మండలం మంచిలి, ఆరవల్లి గ్రామాల్లో నిర్మించిన రైల్వే అండర్ పాస్‌లను ప్రధాన మంత్రి నరేంద్రమోడి సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆయా రైల్వేస్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీనివాసవర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్.తాతాజీ, జెడ్పీటీసీ ఎ.జానకి, వైస్ ఎంపీపీ డి.శిరీష పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కేంద్రం

ఇరగవరం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి పదేళ్లు అయినప్పటికీ గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాలేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతా గోపాలం అన్నారు. సోమవారం పార్టీ మండల కమిటీ సమావేశం నీలాపు ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. గోపాలం మాట్లాడుతూ నేడు దేశంలో అధికారంలో ఉన్నా ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలను గాలికి వదిలేసి కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కోసం వేల కోట్ల రుణాలు కార్పొరేటు కంపెనీలకు అనుకూలంగా రద్దు చేశారన్నారు. మండల కన్వీనర్లు కామన మునిస్వామి, ఇల్లిందలపర్తి సత్యనారాయణ, తామార పల్లి మునలియ్య, వీరమల్లు శ్రీమన్నారాయణ, రామాంజనేయులు, విజయలక్ష్మి, గుడిసె రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న పీవీఎల్

ఉండి: మండలంలోని పెదపుల్లేరు గ్రామంలో వేంచేసియున్న సత్తెమ్మ అమ్మవారి 59వ జాతర మహోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఉండి, ఆకివీడు, కాళ్ళ, భీమవరం తదితర మండలాల నుంచి భక్తులు వేల సంఖ్యలో విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతర మహోత్సవాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించిన కమిటీ ప్రతినిధులను ఆయన అభినందించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



యాత్రలో వృద్ధుడ్ని పలకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



కృష్ణాయపాలెంలో సచివాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం కొట్టు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: ప్రతి పేద కుటుంబానికి మేలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైఎస్సార్ సీపీ మరోసారి గెలవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అనేక పథకాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించారని కొట్టు తెలిపారు. పెంటపాడు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన సకల జన సమ్మేళన యాత్ర నిర్వహించారు. వల్లూరుపల్లి, దర్శిపర్రు, కె.పెంటపాడు, ముక్తేపురం, ఆకుతీగపాడు, చింతపల్లి, కోరిమిల్లి, అలంపురం గ్రామాలతో పాటు గూడెం మండలంలోని కృష్ణాయపాలెంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, ఆర్బీకే కేంద్రాలను ప్రారంభించారు. పలు గ్రామాల్లో గడప గడపకు ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రహదారులు, డ్రెయినేజీలను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏపీలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందరికీ మేలు చేసేలా మంచి పాలన అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలతో మహిళలు ఎంతో ఆర్థికాభివృద్ధి సాధించారన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, ఆసరా, విద్యాదీవెన, వసతి దీవెన ఇలా అనేక సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాల్లో సీఎం జగన్ వెలుగులు నింపారన్నారు. పేదలకు ఇంటి స్థలాలు, నిర్మాణాలు, కోట్లాది రూపాయలతో దేవాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు, తదితరాలు నిర్మించి సంక్షేమం, అభివృద్ధి సాధించారన్నారు. రూ.2 లక్షల 55 వేల కోట్ల మొత్తాన్ని సీఎం జగన్ నేరుగా బటన్ నొక్కి పేదల ఖాతాల్లో జమ చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఈ సొమ్ములను చంద్రబాబు దోచేశారన్నారు. కరోనా ఉపద్రవంలో కూడా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు జగనన్న ఎంతో చిత్తశుద్ధి చూపారన్నారు. పొరపాటున ఆదమరచి ప్రతిపక్షాలకు ఓటు వేస్తే పథకాలు రద్దు అవుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, పార్టీ గౌరవాధ్యక్షుడు గుండు మోగుల సాంబయ్య, గూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, యూత్ లీడర్ కొట్టు విశాల్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టుబోయిన కృష్ణప్రసాద్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ధాన్యలక్ష్మి, రావిపాడు సొసైటీ అధ్యక్షుడు కైగాల గణపతి, ములగాల బాబ్జీ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతరావు కృష్ణారావు, మైలవరపు పెదబాబు, చోడగిరి చినబాబు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, ఏడుకొండలు, తోట నిరీక్షణరావు, దెయ్యం శ్రీనివాసరావు, దేవరశెట్టి సత్యనారాయణ, సొసైటీల అధ్యక్షులు కుంచే సుబ్రహ్మణ్యం, వల్లూరుపల్లి, కె.పెంటపాడు, ఆకుతీగపాడు, కోరిమిల్లి గ్రామాల సర్పంచ్‌లు దంగేటి రామారావు, పీతల సత్యనారాయణ, దాసం వెంకటేశ్వర్లు, వల్లూరి సత్యవతి, పార్టీ నాయకులు బ్రహ్మానందం, పాలా గణపతి, మద్రే కృష్ణమూర్తి, దేవరశెట్టి రాంబాబు, వసంతాడ జోగేంద్ర కుమార్, పసల చంటి, ఏఎంసీ మజీ వైస్ చైర్మన్ జామి కృష్ణ, కొవ్వూరి భాస్కరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నల్లమిల్లి అంజిరెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ వేణుగోపాల్, ఏఈ నవీన్, ఏవో సారధి, దాట్ల రామలింగరాజు, పేరిచర్ల కిరణ్‌కుమార్‌రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజ సేవ చేయాలి

తాడేపల్లిగూడెం: విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో కూడా పాలుపంచుకోవాలని వాసవి ఇంజినీరింగ్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గ్రంధి సత్యనారాయణ కోరారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శిబిరం ముగింపు సందర్భంగా జరిగిన వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కూడా సమాజసేవా కార్యక్రమాల్లో భాగంగా మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. ఆశ్రం వైద్య కళాశాలకు చెందిన వైద్యులు సేవలందించారు. గ్రామ సర్పంచ్ యాతం కోటేశ్వరి, గ్రామ కార్యదర్శి ఎ.శ్రీనివాసు, ఎంపీటీసీ దుర్గాదేవి, వైద్యులు తరుణ్‌సాయి, భానుప్రకాష్, చందన సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కడియద్దలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు

తణుకు అర్బన్: వైఎస్సార్ సీపీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ పార్టీలో గుర్తింపు ఉంటుందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మున్సిపల్ బాలగంగాధర తిలక్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో భాగంగా వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా సహాయ కార్యదర్శులుగా నియమితులైన ఝాన్సీ లారెన్స్, పైడి పద్మలను మంత్రి కారుమూరి, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అభినందించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లారెన్స్‌కు పుష్పగుచ్ఛం అందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు మంగెన సూర్య, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, పార్టీ యువజన విభాగం తణుకు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్లు ఫణీంద్ర, ఉపాధ్యక్షుడు యడ్లపల్లి సురేంద్ర పాల్గొన్నారు.



తణుకులో ఝాన్సీ లారెన్స్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి కారుమూరి, ఎంపీ అభ్యర్థి ఉమాబాల

వలంటీర్లకు సత్కారం

వీరవాసరం: ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని రాయకుదురు సర్పంచ్ గెద్దం భారతి సూచించారు. సోమవారం గ్రామంలో సచివాలయ వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలంటీర్లకు కేటాయించిన 50 కుటుంబాలకు సంబంధించిన పూర్తిస్థాయి సమాచారాన్ని దగ్గర ఉంచుకుని, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి.దుర్గాప్రసాద్, పోలిశెట్టి సత్యనారాయణ, గెద్దం భాస్కరరావు, షేక్ సత్తార్ సాహెబ్, ముత్యాల జగన్‌మోహన్, గూడూరి రాంబాబు, పంపన శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులను ఆదుకోవడం మానవ ధర్మం

భీమవరం: సమాజంలో వృద్ధాప్యం, పేదరికంతో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం కనీస మానవ ధర్మమని భీమవరం సబ్ జైల్ సూపరింటెండెంట్ వెంకటగిరి అన్నారు. వృద్ధాప్యంతో బాధపడుతున్న భీమవరం 19వ వార్డుకు చెందిన బందారు రామచంద్రరావుకు విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యాన సోమవారం బియ్యం, నిత్యావసర సరుకులు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నరమామిడి గంగారామ్ ఆర్థిక సహకారంతో నిత్యావసర సరుకులు అందించారు.

సంప్రదాయబద్ధంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠ

భీమవరం అర్బన్: రాయలంలోని మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంద్ర స్వామివారి నూతన ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం సంప్రదాయ బద్ధంగా వేద మంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర బ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సంప్రదాయ బద్ధంగా ఈ ప్రాంతంలో భక్తజన సందోహం మధ్య మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి నూతన ఆలయ ప్రతిష్ఠ నిర్వహించడం గొప్ప విశేషమన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కన్వీనర్లు తిరుమాని ఏడుకొండలు, తోట భోగయ్య, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, చినిమిల్లి శ్రీనివాస్, కోళ్ల రామచంద్రరావు, చిప్పాడ ఈశ్వరపాండురంగ విఠలాచార్యులు, శివకాశీ, చిప్పాడ శ్రీనివాస్, కొమ్మురాజు శివ శ్రీను, విఘ్నేశ్వరరావు, అరిపాక రాంబాబు, పూడి మల్లేశ్వరరావు, విరాట్ విశ్వకర్మ యూత్ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం సంభ్యులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాళ్ల: మండలంలోని సీసలి గ్రామంలో వేంచేసియున్న షిర్డీ సాయిబాబా ఆలయం శాశ్వత అన్నదాన పథకానికి భీమవరం వాస్తవ్యులు కాజా పార్థసారథిరావు, పుష్పవతి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని సోమవారం అందజేశారు. దాతలను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మి సత్యవతిదేవి బాబా వారి శేషవస్త్రం, ప్రతిమతో సత్కరించారు.

29న అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన

తాడేపల్లిగూడెం (టీఓసీ): భీమవరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హాల్‌లో ఈనెల 29వ తేదీ గురువారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం జరగనున్నది. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జిల్లా ఎస్పీ వేజెండ్ల అజిత్ పాల్గొంటారు.

రంగస్థల కళాకారుల సంఘ సమావేశం

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 141వ నెలవారీ సభా కార్యక్రమం గీతా మందిరంలో జరిగింది. అధ్యక్షుడు సూరంపూడి వెంకట రమణ అధ్యక్షత వహించారు. పౌరాణిక పద్యాలు, ట్రాక్ సింగింగ్, అనుకరణ నృత్యాలు, సంగీత విభావరిలు జరిగాయి. ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి తగరంపూడి మురళీకృష్ణ, కర్రి ప్రభాకర్ బాలాజీ, కళాకారులు పాల్గొన్నారు.

గడపగడపకు నిధులతో అభివృద్ధి పనులు

యలమంచిలి: గడపగడపకు మన ప్రభుత్వ నిధులతో ఏనుగువానిలంక గ్రామంలో దళితపేటల్లో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు మాజీ సర్పంచ్ వినుకొండ రవి చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వ నిధులు రూ.20 లక్షలతో స్థానిక అరుంధతీపేటలో చేపట్టే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత ఐదేళ్లలో ఏనుగువానిలంకలో ప్రతి వార్డునూ అభివృద్ధి చేశామన్నారు. జగనన్నకు మరొసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసిచూపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈద ప్రమీల పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లుల కొండ, ఉల్లంపర్తి జాన్ వైఎస్సార్ సీపీ నాయకులు మేళం రామాంజనేయులు, బళ్ల నాగేశ్వరరావు, పాలపర్తి మేరీ పుష్ప, దిడ్ల విజయ్‌కుమార్, వినుకొండ శ్రీనివాసరావు, పాలపర్తి సందీప్‌కుమార్, పిడకాల బాబూరావు, సిద్ధిరెడ్డి రాంబాబు పంచాయతీరాజ్ ఏఈ వర్ధనపు శ్యాంబాబు, పంచాయతీ కార్యదర్శి అడబాల కోదండరామయ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అడబాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.